# అప శృతి

ట్రాయిలెట్ చేసికొన్న ముఖాలు పాడైనాయి.

వొళ్ళుహూనమైంది.

పెధవ బండి ఒకటే కుదుపులు బాధగా.

అసలు దీంట్లో రాకుండా బస్సుకు వెళ్తే ఎంతో హాయిగా ఉండేది.

గుడ్డలంతా దుమ్ముధూళీ

నీ మీసాలూ నువ్వూ నీ టుముకులబండి

లంఖణాలబండి

ఏమిటీ గూమా నీగొడవ

నాగొడవేమీ లేదు. నీ మీసాలదే గొడవ.

ఏం!

మీసాలపై నిమ్మకాయను నిలపడం ఔట్ ఆఫ్ డేట్!

ఔట్ ఆఫ్ డేట్.

ఔను యీనాటి ఫాషన్లో మీసాలే అనవసరం.

అనినీ భావన!

కాదు. అప్‌టుడేట్ ఫాషన్ నవనాగరి కులశాసనం.

మరి మీసాలుంటేనో

ఒప్పుకోరు ఏమాత్రం ఒప్పుకోరమ్మాయిలు.

ఆధునికయువతులు పెండ్లిగానిపడుచులు.

ఏమిటయ్యా నీవెటకారం.

## శ్రీ బసిరెడ్డి ఈశ్వరరెడ్డి

యిది నానుడికారం

ఇది అభ్యాసంలేని మీలాంటి కుర్ర కుంకలభావన

యిక అరవ్వద్దు

ఊరువచ్చేసింది

అదుగో ఆడాబా యిల్లు. అదే పెండ్లిల్లు మనం చూడబోయే...

దిగండబ్బాయిలూ తరువాత మాట్లాడు కొందాం.

.........................

వచ్చారమ్మ వచ్చారు. చూడడానికే వచ్చారు

ఎవరే

పెండ్లికొడుకులే వచ్చారు నిను పెండ్లి చేసికొని పోతారు.

నోర్మూయ్. వాగితే పండ్లూడగొడతా

దిగండి బాబూ దిగండి

అరే బండబ్బాయీ ఆసామానంతా లోగిట్లో ఉంచు.

ఎండవేడి భరించరాదు

ఎవరే అక్కడా. కాళ్ళూచేతులూ కడు క్కోండి. మిట్టమధ్యాహ్నం

ఎవరక్కడ సుబ్బిగా. ఆకుంచం యిక్కడ పెట్టు. మీ అమ్మగారితో చెప్పు వంట త్వరగా...

.........................

ములకమంచం

అబ్బాయిలంతా కూర్చోండి.

అరే యిక్కడ కూర్చోబెట్టారేం.

మరెక్కడ్రా

పెండ్లికూతురు రాదూ. హార్మోనియం వాయించదూ.

అదంతా బ్రాహ్మల కోమట్ల యిండ్లలో. నోరుమూసుకొని కూర్చో

మరి నేనెక్కడ

నువ్వూ అమంచంమీదే మీ అన్న గారితోబాటు తగలడూ

యిదేమిటయ్యా అపశబ్దం

మొదట్నుంచీ ఉండేదే

అదుగో వచ్చేశారు

యికనైనా నోరు మూసుకో,

అమ్మాయిలు వచ్చారు

మలయమారుతం విరిసింది

సంగీతం పాటా వచ్చా

మా యింట్లో యీ అలవాటు లేదండీ

కానైతే చక్కగాఉన్నా రమ్మాయిలు

ఎంత సౌందర్యం

ఎంత సౌకుమార్యం

వెన్నెల విరిసినట్లే ఉంది.

కలువలు కదిలినట్లున్నాయ్

నవ్వులు పువ్వుల్లాగున్నాయ్

వరహాల మూట

బంగారు బొమ్మ

వజ్రాలరాశి

వయ్యారిభామ

మరి నేనూ పెండ్లి కొడుకునైతే

ఎంతబాగుండేది.

ఏమి టాలోచిస్తున్నావ్.

ఆ మీసాలు మెలిపెట్టవద్దయ్యా

ఆ బీడీముక్క పారేయవయ్యా

ఏమిటా పోజు, శుద్ధ బడుద్దాయిలా

ఎందుకలా గుడ్లురుముతావ్

మానర్స్ తెలియవు

అంతా రసాభాస

యిక్కడా నీ గొడవేనా

వుస్. మెల్లిగా మాట్లాడవయ్యా

యిక్కడా రిహార్సల్స్!


## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే. దీని పాలబడినవారు అరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి. తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము. దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పథ్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సునం. 587, కలకత్తా (A. P. W)



## వాణీ కాలేజి

వైర్‌గాంరోడ్. స్థా. 1928 రాజమండ్రి.

ఇ. ఎస్ యల్. సి., ఎస్. ఎస్. ఎల్. సి. బెనారస్ అడ్మిషన్ ఆంధ్రామెట్రిక్. ఆజీ రు! ఆంధ్రా బనారస్ ఇంటరు, ఆంధ్రా బి. ఏ. 53, 54, 55 (సెప్టెంబరు & మార్చి పరీక్షలకు) డైరక్టు & పోస్టల్ ట్యూషన్ వివరములకు 4 అణాబిళ్ళలు పంపుడు.

ఎలా ప్రవర్తించాలో తెలియదు, పైగా విసుర్లు.

ఎక్కడ పోయినా ఒకటే బాధ

యావజ్జీవం ఘోష్యాయి

బీడీముక్క పారేస్తే బాధేమీ లేదు.

మీసాలు మెలిపెట్టకుంటే నష్టమేమీ లేదు.

ఏమైనా బాధపడాలి

ఆమాపుల్లో ఎంత తీపి

ఆ నడకలో ఎంత వయ్యారం

అదృష్టం ఉండాలి

నొసట వ్రాసిఉండాలి

....................

ఎందుకలా డాన్సు చేస్తున్నావ్ సిసింద్రీ

మరి తమలాంటి ప్రభువుగారివద్ద డాన్సు చేయకుంటే...

ఎగతాళా

తప్పుతప్పు దాసురాలిని క్షమించవలెను.

సరేగానీ కథ ఏమైంది

ఏకథ !

మీ అక్కయ్యగారు మా అన్నయ్య గారిని......

అద్భుతంగా వరించారు

నిజంగా మా అన్నయ్యగారు బాగా లేరూ.

చాలా బాగా ఉన్నారు. మన్మథులు మచ్చురాళ్లు.

అంటే

అంటే, కొంటే, తింటే, కోతిలాగున్నారు

మరి నేనూ!

కొండముచ్చులాగున్నావు

ఆసి నీ సిగ దరగా! నిన్నేం చేస్తానో చూడు జుట్టు పట్టుకొని...

................

మరేం అమ్మాయిలా నాదగ్గరా సంకోచమా

ఏం చెప్పమంటావన్నయ్యా

మరేం లేదమ్మా అబ్బాయిలు మీకు నచ్చారా లేదా ?

ఏ అబ్బాయి!

“ ” ఆయన ఎలాగున్నాడు.

బాగా ఉన్నాడు. మీసంపై నిమ్మకాయ నిలపవచ్చు

మరి “ ” ఆయన!

ఫరవాలేదు. అరచేతితో జాంబవంతునిలా ఆకాశాన్నందుకొంటారు.

యింతేనా మీ అభిప్రాయం

అంతే నన్నయ్యా

...............

ఏమైంది మామా అంతా డైటేనా-

కాయా పండా

శికారా బికారా

కాయా లేదు పండూ లేదు



“మీసాలపై నిమ్మకాయను నిలపడం ఔట్ ఆఫ్ డేట్”

వాళ్లొప్పుకొన్నారా లేదా

కథ అడ్డం తిరిగింది. చేసిందంతా నిష్ఫలమైంది.

వాళ్లొప్పుకోలేదా

తధిగిణతోం. నేను ముందే అనుకొన్నాను. అనుకున్నట్లే జరిగింది

నేను బయలుదేరే ముందే అనుకున్నాను

మంచిపనే జరిగిందిలే

ఏమైనా అందగత్తెలు

ఎందుకండీ సౌందర్యం ఆ డాన్సుకత్తెలు సంసారం చేస్తారా

ఏం సౌందర్యమండీ. ఆ బక్కపల్చనమ్మాయి గాలికి ఎగిరిపొయ్యేట్లుంది

చిన్నపిల్ల మరిస్థూలం

భగవంతుడు రక్షించాడు తప్పిపోయిందే మేలైంది

అంతా మనమేలుకొరకే. అంతా మేలుకొరకే.

ద్రాక్షపండ్లు పుల్లన ★